LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

నవంబర్ 2019

## పునరుజ్జీవింపబడిన ఆశ, ఉజ్వల భవిష్యత్తు



"దృష్టి పునరావాస క్షేత్రసహాయకులు సద్దాంను అనుకోకుండా కలవడం మాకు ఒక మంచి ఆకస్మిక అదృష్టం" అని నమ్ముతారు లక్ష్మీ దుర్గ. ఆమె కొడుకు వీరేందర్‌కు అభివృద్ధి జాప్యాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లాలో వారి గ్రామం కపిలేశ్వరపురంలోని స్థానిక డాక్టర్ నిర్ధారించారు. దీని కారణం బహుశా అతని తల్లిదండ్రుల రక్తసంబంధ వివాహం కావచ్చు. వీరేందర్‌కు ఫిజియోథెరపీ సూచించబడింది. ఒక తోటమాలి అయిన అతని తండ్రికి ఈ చికిత్స చేయించే స్థోమత లేదు. లక్ష్మి తరచూ రాత్రులు ఏడుస్తూ, నిద్ర లేకుండా కొడుకు గురించి ఆందోళన చెందుతూ గడిపేది. ఒక బస్ స్టాప్‌లో సద్దాం ఈ కుటుంబాన్ని కలవడం జరిగింది. ఆ యువజంట కొడుకుతో అవస్థపడటం గమనించిన అతను వెంటనే వాళ్ళ దగ్గరికి వెళ్ళాడు. అతని సలహాప్రకారం, వారు అక్కడి ఎల్విపిఇఐ ద్వితీయశ్రేణి కేంద్రానికి వెళ్ళారు. అక్కడ వారికి ఏ ఖర్చులేకుండా ఉచితంగా వీరేందర్‌కి విస్తృతమైన ఫిజియోథెరపీ చికిత్స మరియు దృష్టి పునరావాస సేవలు అందిస్తున్నారు. కేవలం 8 నెలలలో గణనీయమైన తేడా ఉన్నది. వీరేందర్ నేరుగా చూడటం ప్రారంభించాడు, కూర్చోగలడు మరియు ముందులాగా కాకుండా వస్తువులను పట్టుకోగలుగుతున్నాడు. తమ కొడుకుకు ఒక మెరుగైన భవిష్యత్తుపట్ల పునరుజ్జీవితమైన ఆశతో అతని తల్లిదండ్రులు సరైన శిక్షణ మరియు సంరక్షణతో బాబు తన నిజమైన సామర్థ్యాన్ని సాధించగలడనే నమ్మకంతో ఉన్నారు.



"నేను నెల్లూరు జిల్లాలో వెంకటగిరి పట్టణంలో ఒక వైద్యుడిని. నా దూరదృష్టితో నేను సమస్యను ఎదుర్కొంటున్నప్పుడు, నా కళ్ళ పరీక్ష చేయించుకోవడానికి మా పట్టణంలో ఒక కళ్ళద్దాల షాపుకి వెళ్ళాను. కానీ, ఫలితంతో నేను ఎక్కడా తృప్తి చెందలేదు. అప్పుడు అక్కడ ఉన్న ఎల్విపిఇఐ దృష్టి కేంద్రాన్ని సందర్శించాను. అక్కడి విజన్ టెక్నీషియన్ వెంకటేశ్ నా పట్ల అత్యంత మర్యాదపూర్వకంగా ప్రవర్తించిన తీరు, కంటిపరీక్ష ప్రక్రియ అంతా జరిపిన పద్ధతి, నాకు వివరించిన పద్ధతి నన్ను ముగ్ధుడిని చేసింది. అప్పటినుంచీ, ఏవిధమైన కంటి సమస్యలకైనా ఎంతోమంది స్నేహితులని, కుటుంబ సభ్యులని మరియు రోగులని నేను పంపించాను."

**కళింగరాజు రాశిరాజు**

**మాకు మద్దతునివ్వండి**




మీ విరాళం ప్రతి 100లో 95 పేదలకు సేవలనందించడానికి నేరుగా ఉపయోగించబడుతుంది.